Registered No. HSE/49. [Price : Rs. 2.00 Paise]

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 24 ] HYDERABAD, SATURDAY, DECEMBER 19, 2015.

## ANDHRA PRADESH BILLS

### ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 19th December, 2015

L. A. BILL NO. 24 OF 2015.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH (REGULATION OF TRADE IN INDIAN MADE FOREIGN LIQUOR, FOREIGN LIQUOR) ACT, 1993.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Sixty-sixth year of the Republic of India, as follows:-

**Short title and commencement.**

1. (1) This Act may be called the Andhra Pradesh (Regulation of trade in Indian made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Act, 2015.

(2) It shall come into force at once.

**Amendment of section 4. Act No.15 of 1993.**

2. In the Andhra Pradesh (Regulation of trade in Indian made Foreign Liquor, Foreign Liquor) Act, 1993 (hereinafter referred to as the Principal Act), in section 4,-

(1) in sub-section (1),-

Act 18 of 2013.

(i) for the words, "the Andhra Pradesh Beverages Corporation Limited, a Corporation wholly owned and controlled by the Government", the expression "the Andhra Pradesh Beverages Corporation Limited, the Andhra Pradesh State Beverages Corporation Limited incorporated under the Companies Act, 2013 or any other Corporation wholly owned, controlled and authorized by the Government in this behalf", shall be substituted.

(ii) for the words, "exclusive privilege", the word "privilege" shall be substituted.

(iii) in the Explanation thereunder, for the words, "the Andhra Pradesh Beverages Corporation Limited" the expression "Andhra Pradesh Beverages Corporation Limited, the Andhra Pradesh State Beverages Corporation Limited incorporated under the Companies Act, 2013 or any other Corporation wholly owned, controlled and authorized by the Government in this behalf", shall be substituted.

(2) In sub-section (2), for the words, "the Andhra Pradesh Beverages Corporation Limited" the expression "the Andhra Pradesh Beverages Corporation Limited, the Andhra Pradesh State Beverages Corporation Limited incorporated under the Companies Act, 2013 or any other Corporation wholly owned, controlled and authorized by the Government in this behalf", shall be substituted.

Amendment of section 4-A.

3. In section 4-A of the principal Act, for the words, "the Andhra Pradesh Beverages Corporation Limited" the expression "the Andhra Pradesh Beverages Corporation Limited, the Andhra Pradesh State Beverages Corporation Limited incorporated under the Companies Act, 2013 or any other Corporation wholly owned, controlled and authorized by the Government in this behalf", shall be substituted.

Amendment of section 4-B.

4. In section 4-B of the principal Act, for the words, "the Andhra Pradesh Beverages Corporation Limited" the expression "the Andhra Pradesh Beverages Corporation Limited, the Andhra Pradesh State Beverages Corporation Limited incorporated under the Companies Act, 2013 or any other Corporation wholly owned, controlled and authorized by the Government in this behalf", shall be substituted.

## STATEMENT OF OBJECTS AND REASONS

According to Section 4 (1) of the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor & Foreign Liquor) Act 1993, the Andhra Pradesh Beverages Corporation Limited has the exclusive privilege of importing, exporting and carrying on the wholesale trade and distribution of Indian Made Foreign Liquor (IMFL) Foreign Liquor (FL) Wine and Beer on behalf of the Government for the whole of the State of Andhra Pradesh.

By virtue of G.O.Ms.No. 93, Finance (Ex-II) Department, dated: 10.03.2015, the Government have also authorized the Commissioner of Prohibition & Excise to import, export and conduct wholesale trade of IMFL & FL by opening and running wholesale Government Depots by the Prohibition & Excise Department wherever necessary. Accordingly, the Commissioner of Prohibition & Excise has established wholesale depots all over the State and has been conducting import, export and wholesale trade of IMFL & FL since 12.03.2015.

However, keeping in view the major responsibilities of the Prohibition & Excise Department such as regulation of intoxicants and alcohol, realization of revenue, arresting revenue pilferage, prevention and control of illicit distillation and circulation of spurious and non-duty paid liquor, etc., it is not desirable to conduct wholesale trade of IMFL & FL by the Prohibition & Excise Department itself in the long run. Therefore, the Government vide G.O.Ms.No. 272, Revenue (Ex.II) Department, dated: 16.07.2015 have accorded sanction to incorporate a new Corporation in the name and style of "ANDHRA PRADESH STATE BEVERAGES CORPORATION LIMITED" as a public limited company under the Companies Act, 2013 with the objects, inter-alia, of importing, exporting and conducting wholesale and retail trade in IMFL & FL, on behalf of the Government of Andhra Pradesh. Accordingly, the ANDHRA PRADESH STATE BEVERAGES CORPORATION LIMITED has been incorporated under the Companies Act, 2013 and has also been issued certificates of Incorporation dated 12.08.2015.

Further, it is felt desirable that the wholesale trade in IMFL & FL may also be entrusted to any other Corporation, wholly owned and controlled by the State Government, as and when deemed necessary, in the interest of better regulation of trade in IMFL & FL and protection of Government revenue. It is, therefore, necessary that the ANDHRA PRADESH STATE BEVERAGES CORPORATION LIMITED and any other Corporation, wholly owned, controlled and as may be authorized by the State Government in this behalf, shall also have the privilege of importing, exporting and conducting wholesale trade in IMFL & FL, in addition to the Andhra Pradesh Beverages Corporation Limited.

Accordingly, Government have decided to amend the Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor & Foreign Liquor) Act 1993 suitably.

This Bill seeks to give effect to the above decisions.

**KOLLU RAVINDRA**
Minister for BC Welfare & Empowerment,
Handlooms & Excise

## FINANCIAL MEMORANDUM

This bill seeks to amend section 4 of the Andhra Pradesh (Regulation of trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) Act, 1993 for conducting IMFL wholesale trade through Andhra Pradesh State Beverages Corporation Limited. The Financial implication for functioning of the AP State Beverages Corporation Limited are about Rs.54.00 Crores per annum. The proposed expenditure will be met by the funds generated by way of Goods Receipt Note (GRN) process fees, cash discounts, etc., during the course of wholesale operations.

**KOLLU RAVINDRA**
Minister for BC Welfare & Empowerment,
Handlooms & Excise

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLEY.

The Andhra Pradesh (Regulation of Trade in Indian Made Foreign Liquor, Foreign Liquor) (Amendment) Bill, 2015, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

**KOLLU RAVINDRA**
Minister for BC Welfare &Empowerment,
Handlooms & Excise

**K.SATYANARAYANA RAO,**
Secretary to State Legislative (I/c)

ఆంధ్రప్రదేశ్ బిల్లులు

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో 2015, డిసెంబర్ 19వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2015 లోని 24వ శాసనసభ బిల్లు

ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.

భారత ప్రజారాజ్యపు అరవై ఆరవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి ఈ క్రింది విధముగా శాసనము చేసినది:-

సంగ్రహనామము మరియు ప్రారంభము

1.(1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2015 అని పేర్కొనవచ్చును.

(2) ఇది, వెంటనే అమలులోనికి వచ్చును.

4వ పరిచ్ఛేదము నకు సవరణ. 1993లోని 15వ చట్టము

2. (ఇందు ఇటు మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు) ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993లోని 4వ పరిచ్ఛేదములో,-

(1) ఉప-పరిచ్ఛేదము (1)లో,

(i) "ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు, ప్రభుత్వముచే పూర్తిగా స్వంతంగా కలిగి ఉన్నట్టి మరియు నియంత్రించబడి నట్టి కార్పొరేషను" అను పదములకు బదులుగా "ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషను లిమిటెడు, కంపెనీల చట్టము, 2013 క్రింద పొందుపరచబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు లేదా ఈ విషయములో ప్రభుత్వముచే పూర్తిగా స్వంతంగా కలిగిఉన్నట్టి నియంత్రించబడినట్టి మరియు ప్రాధికార మీయబడినట్టి ఏదేని ఇతర కార్పొరేషను" అను పదబంధమును ఉంచవలెను. 2013లోని 18వ చట్టము

(ii) "ప్రత్యేక విశేషాధికారం" అను పదములకు బదులుగా "విశేషాధికారం" అను పదములను ఉంచవలెను.

(iii) అందుగల విశదీకరణలో, "ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు" అను పదములకు బదులుగా "ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషను లిమిటెడు, కంపెనీల చట్టము, 2013 క్రింద పొందుపరచ బడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు లేదా ఈ విషయములో ప్రభుత్వముచే పూర్తిగా స్వంతంగా కలిగిఉన్నట్టి, నియంత్రించబడినట్టి మరియు ప్రాధికార మీయబడినట్టి ఏదేని ఇతర కార్పొరేషను" అను పదబంధమును ఉంచవలెను.

(2) ఉప-పరిచ్ఛేదము (2)లో, "ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు" అను పదములకు బదులుగా "ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషను లిమిటెడు, కంపెనీల చట్టము, 2013 క్రింద పొందుపరచబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు లేదా ఈ విషయములో ప్రభుత్వముచే పూర్తిగా స్వంతంగా కలిగిఉన్నట్టి, నియంత్రించబడినట్టి మరియు ప్రాధికారమీయబడినట్టి ఏదేని ఇతర కార్పొరేషను" అను పదబంధమును ఉంచవలెను.

4-ఏ పరిచ్ఛేదము నకు సవరణ.

3. ప్రధాన చట్టము యొక్క 4-ఏ పరిచ్ఛేదములో, "ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు" అను పదములకు బదులుగా "ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషను లిమిటెడు, కంపెనీల చట్టము, 2013 క్రింద పొందుపరచబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు లేదా ఈ విషయములో ప్రభుత్వముచే పూర్తిగా స్వంతంగా కలిగిఉన్నట్టి, నియంత్రించబడినట్టి మరియు ప్రాధికారమీయబడినట్టి ఏదేని ఇతర కార్పొరేషను" అను పదబంధమును ఉంచవలెను.

4-బీ పరిచ్ఛేదము నకు సవరణ.

4. ప్రధాన చట్టము యొక్క 4-బీ పరిచ్ఛేదములో, "ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు" అను పదములకు బదులుగా "ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషను లిమిటెడు, కంపెనీల చట్టము, 2013 క్రింద పొందుపరచబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు లేదా ఈ విషయములో ప్రభుత్వముచే పూర్తిగా స్వంతంగా కలిగి ఉన్నట్టి, నియంత్రించబడినట్టి మరియు ప్రాధికారమీయబడినట్టి ఏదేని ఇతర కార్పొరేషను" అను పదబంధమును ఉంచవలెను.

## ఉద్దేశాలు కారణాలు

ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993 యొక్క 4(1) పరిచ్ఛేదమునుసరించి, ఆంధ్రప్రదేశ్ బెవరేజస్ కార్పొరేషను లిమిటెడు, ప్రభుత్వము తరఫున ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంతటికి స్వదేశంలో తయారైన విదేశీ మద్యము (ఐఎమ్ఎఫ్ఎల్) మరియు విదేశీ మద్యము (ఎఫ్ఎల్) దిగుమతి, ఎగుమతి మరియు టోకు వ్యాపారమును నిర్వహించుటకు మరియు పంపిణీకి కేవలం ప్రత్యేక అధికారాన్ని కలిగి ఉన్నది.

10-3-2015వ తేదీ గల ఆర్థిక (ఆబ్కారీ.II) శాఖ యొక్క జీ.ఓ.ఎమ్.ఎస్.నెం.93 రీత్యా, అవసరమైన చోట్ల మద్య నిషేధ మరియు ఆబ్కారీ శాఖ ద్వారా ప్రభుత్వ డిపోలను ప్రారంభించి, ఐఎమ్ఎఫ్ఎల్ మరియు ఎఫ్ఎల్ దిగుమతి, ఎగుమతి మరియు టోకు వ్యాపారమును నిర్వహించుటకు మద్య నిషేధ మరియు ఆబ్కారీ శాఖ కమీషనరుకు కూడా ప్రభుత్వము ప్రాధికారమిచ్చింది. తదనుసారంగా, సదరు కమీషనరు రాష్ట్రమంతటను టోకు వ్యాపారపు డిపోలను ఏర్పాటుచేసి 12-3-2015 తేదీ నుండి ఐఎమ్ఎఫ్ఎల్ మరియు ఎఫ్ఎల్ దిగుమతి, ఎగుమతి మరియు టోకు వ్యాపారమును నిర్వహించడం జరుగుతున్నది.

అయినప్పటికినీ, మత్తు పదార్థాలు మరియు సారా వినిమయము, రాబడిని రాబట్టుట, చిల్లర చోరీల వలన కలిగే రాబడి నష్టం నిరోధించడం, నకిలీ మరియు సుంకము చెల్లించని మద్యముల అక్రమ పంపిణీని క్రమబద్ధము చేయుట మొదలగు మద్యనిషేధ మరియు ఆబ్కారీ శాఖ యొక్క భారీ బాధ్యతల దృష్ట్యా సదరు శాఖ ద్వారా టోకు వ్యాపారమును ఎక్కువకాలం పాటు నిర్వహించడం అంత మంచిదికాదు. అందుచేత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరఫున ఐఎమ్ఎఫ్ఎల్ మరియు ఎఫ్ఎల్ దిగుమతి, ఎగుమతి మరియు వాటి టోకు మరియు చిల్లర వ్యాపారము వంటి ఇతర విషయాలతోపాటు లక్ష్యాల సాధనకు ప్రభుత్వం 16-7-2015 తేదీ గల రెవిన్యూ (ఆబ్కారీ-II) శాఖ యొక్క జీ.ఓఎమ్.ఎస్.నెం.272 ద్వారా "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజస్ కార్పొరేషను లిమిటెడు" అను పేరుమీద మరియు శైలిలో ఒక కొత్త కార్పొరేషనును ఏర్పాటు చేయుటకు మంజూరుచేస్తూ, కంపెనీల చట్టము, 2013 క్రింద ఒక పబ్లికు లిమిటెడు కంపెనీగా చేర్చడం జరిగింది. తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజస్ కార్పొరేషను లిమిటెడు కంపెనీల చట్టము, 2013 క్రింద చేర్చడం జరిగింది. మరియు 12-8-2015 తేదీతో సంస్థాపన ధృవపత్రమును కూడా జారీచేయడం జరిగింది.

అంతేకాక, ఐఎమ్ఎఫ్ఎల్ మరియు ఎఫ్ఎల్ టోకు వ్యాపారమును మరింత పటిష్ఠవంతంగా అమలుపరచే హితము దృష్ట్యాను మరియు ప్రభుత్వ రాబడిని రక్షించేందుకు అవసరమైనపుడెల్లను, రాష్ట్ర ప్రభుత్వంచే పూర్తిగా స్వంతంగా కలిగిఉండి మరియు నియంత్రించబడు ఏదేని ఇతర కార్పొరేషనుకు ఐఎమ్ఎఫ్ఎల్ మరియు ఎఫ్ఎల్ టోకు వ్యాపారాన్ని అప్పగించడం కూడా అభిలషణీయమని భావించడం జరిగింది. అందుచేత ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడుకు అదనంగా ఐఎమ్ఎఫ్ఎల్ మరియు ఎఫ్ఎల్ ఎగుమతి మరియు దిగుమతి మరియు టోకు వ్యాపార నిర్వహణలో విశేషాధికారము కూడ కలిగియున్న మరియు ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వముచే ప్రాధికారమీయబడునట్టియు, స్వంతంగా కలిగి ఉన్నట్టి మరియు నియంత్రించబడునట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు మరియు ఏదేని ఇతర కార్పొరేషను యొక్క అవసరమున్నదని భావించబడింది.

తదనుసారంగా, ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993ను తగురీతిగా సవరించడానికి ప్రభుత్వం నిర్ణయించింది.

ఈ బిల్లు, పై నిర్ణయమును అమలుపరచుటకు ఉద్దేశించబడినది.

కొల్లు రవీంద్ర
వెనుకబడిన తరగతుల సంక్షేమము & సాధికారిత
చేనేత & ఆబ్కారీ శాఖమంత్రి

## ఆర్థిక వివరణ

ఈ బిల్లు, ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు ద్వారా ఐఎమ్ఎఫ్ఎల్ మరియు ఎఫ్ఎల్ టోకు అమ్మకాన్ని నిర్వహించేందుకు ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) చట్టము, 1993 యొక్క 4వ పరిచ్ఛేదమును సవరించుటకు ఉద్దేశించినది. ఆంధ్రప్రదేశ్ బెవరేజెస్ కార్పొరేషను లిమిటెడు నిర్వహణలో ఆర్థికపరంగా సంవత్సరానికి సుమారుగా రూ.54 కోట్ల ఖర్చు ఉంటుంది. ఈ ప్రతిపాదిత వ్యయమును టోకు అమ్మకపు నిర్వహణల సమయంలో సరుకుల జమ పత్రం (జి.ఆర్.ఎన్) ప్రాసెసింగు ఫీజు, నగదు డిస్కౌంట్లు మొదలైన వాటి రూపంలో నిధులను సమకూర్చుకోవడం ద్వారా భరించడం జరుగుతుంది.

కొల్లు రవీంద్ర
వెనుకబడిన తరగతుల సంక్షేమము & సాధికారిత
చేనేత & ఆబ్కారీ శాఖమంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ (స్వదేశంలో తయారైన విదేశీ మద్యము, విదేశీ మద్యముల వ్యాపార క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2015ని రాష్ట్ర శాసన మండలి ఆమోదించిన పిమ్మట, భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

**కొల్లు రవీంద్ర**
**వెనుకబడిన తరగతుల సంక్షేమము & సాధికారిత**
**చేనేత & అబ్కారీ శాఖమంత్రి**

**కె. సత్యనారాయణరావు,**
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి (ఇన్‌ఛార్జి)

---

Printed by the Commissioner of Printing, at A.P. Legislative Assembly Printing Press, Hyderabad.